ఆదివారం అనుబంధం (వారం) వారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam 07-10-2025,మంగళవారం

# టాటాగ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో మంత్రి లోకేష్ భేటీ



.రక్షణ, భద్రతా వ్యవస్థల రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

. శ్రీసిటీలో ఇంజనీరింగ్ సెంటర్ను ఏర్పాటు చేయడానికి అవకాశాలను పరిశీలించండి.

**విజయవాడ, అక్టోబర్07:**టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలో భేటీ అయ్యారు. ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సిఇఒ సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సిఇఒ మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సిఇఒ మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సిఇఒ సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సిఇఒ వినాయక్ పాయ్, ఎస్ టి టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సిఇఒ బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. విశాఖపట్నంలో రాష్ట్ర అగ్రనేతల సమక్షాన ఈ నెలలో నిర్వహించనున్న టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. టాటా పవర్ రెన్యూవబుల్స్ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా రూఫ్టాప్ సోలార్ అభివృద్ధి చేసే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసే మార్గాన్ని అన్వేషించాలని, రాష్ట్రంలో సెల్, మాడ్యూల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించాలని విజప్తి చేశారు. విశాఖపట్నంలో టాటా ఎల్పీ రీజనల్ ఆఫీస్/ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, తూర్పుతీరంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్లో సాఫ్ట్ వేర్ డిఫైండ్ వెహికిల్స్, అటానమస్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీస్, ఆధారిత మొబిలిటీ, మెడ్క ఇన్నోవేషన్ల వంటి రంగాల్లో సెంటర్ >>2



# తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

**హైదరాబాద్, అక్టోబర్07:**తెలంగాణ రాష్ట్రానికి మరోసారి భారీ పెట్టుబడి లభించింది. ప్రపంచ ప్రఖ్యాత ఫార్మా దిగ్గజం ఎలీ లిల్లీ అండ్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. సుమారు 9,000 కోట్ల భారీ పెట్టుబడితో ఈ సంస్థ తెలంగాణలో తన మొదటి మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ నిర్ణయం రాష్ట్రానికి ఆర్థికంగా, ఉపాధి పరంగా పెద్ద ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. సోమవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని, ఎలీ లిల్లీ వంటిదిగ్గజ సంస్థ ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంపై నమ్మకం ఉంచినందుకు కంపెనీకి ధన్యవాదాలు తెలిపిన ఆయన, కొత్త పరిశ్రమలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న ఈ మాన్యుఫ్యాక్చరింగ్ >>2



## బంగారం ధరలు రికార్డు తర్వాత ధరలు తగ్గుతాయా?

**న్యూఢిల్లీ, అక్టోబర్07:**భారతదేశంలో బంగారం ధరలు రికార్డు స్థాయికి!సోమవారం భారీ ఎగబాకుడి తర్వాతధరలు తగ్గుతాయా? అక్టోబర్ 7అవుట్‌లుక్ ప్రపంచవ్యాప్తంగా జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా డాలర్ బలహీనత, మరియు వాణిజ్య అనిశ్చితులు మళ్లీ బంగారంలో భారీ ర్యాలీకి దారితీశాయి. అక్టోబర్ 6, సోమవారం రోజున భారత్‌లో బంగారం ధరలు కొత్త రికార్డు స్థాయికి చేరాయి. ఇప్పుడు కీలక ప్రశ్న-ఈ స్థాయిని బంగారం కొనసాగిస్తుందా? లేక మంగళవారం (అక్టోబర్ 7) నాటికి ధరలు సరిదిద్దుకోవాలా?సోమవారం రోజున వెండి ధరలు కూడా బంగారం తరహాలో పెరిగి రికార్డు స్థాయికి చేరువయ్యాయి. అమెరికా లో కొనసాగు తున్న ప్రభుత్వ షట్‌డౌన్ ఆందోళనలతో పాటు ఇజ్రాయెల్‌గాజా యుద్ధం ముగిసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న చర్యలుకూడా మార్కెట్ నమ్మకాన్ని పెంచలేకపో యాయి. భారతదేశంలో బంగారంధరలు:అక్టోబర్ 6న 24 క్యారెట్ బంగారం గ్రాముకు137 పెరిగి12,077కుచేరింది. 22క్యారెట్‌బంగారం12 5 పెరిగి గ్రాముకు11,070కు చేరింది >>2

# ఎఐ రాకతో టాప్ కంపెనీలలో సగం మూతపడే అవకాశం

**న్యూఢిల్లీ, అక్టోబర్07:**రాకతో టాప్ కంపెనీలలో సగం మూతపడే అవకాశం-డేంజర్ బెల్ మోగించిన సిస్కో మాజీ దినివీ సిస్కో సిస్టమ్స్ మాజీ దినివీ జాన్ చాంబర్స్ కృత్రిమ మేధస్సు ప్రభావంపై తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. ఇప్పటికే ఉద్యోగాలను భర్తీ చేస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో, ఆయన తాజా ప్రకటన ఉద్యోగులను మరింత ఆందోళనలోకి నెట్టేసింది. ఫార్చ్యూన్‌తో ఇటీవలైన ఇంటర్వ్యూలోచాంబర్స్ తెలిపారు, ఫార్చ్యూన్ 500 కంపెనీలలో 50 శాతం కంపెనీలు అదృశ్యం అవుతాయని, అలాగే వాటి 50శాతం ఎగ్జిక్యూటివ్‌లు కూడా అదృశ్యం అవుతారని హెచ్చరించారు. 1990ల ఇంటర్నెట్ బూమ్ మరియు తదుపరి క్రాష్ సమయంలో సిస్కోను నడిపిన అనుభవం ఆధారంగా, చాంబర్స్ తరంగాన్ని డాట్‌కామ్ యుగంతో పోల్చారు. అయితే స్వీకరణ వేగం, పరిణామాలు అంతకుమించి నాటకీయంగా ఉన్నాయి అని ఆయన స్పష్టం చేశారు. ఐదు రెట్లు వేగంగా కదులుతోంది, ఇంటర్నెట్ యుగ ఫలితాలను మూడు రెట్లు అధికంగా ఉత్పత్తి చేస్తోందని చాంబర్స్ పేర్కొన్నారు. స్టార్టప్‌లు సంవత్సరాల లోపల కాకుండా వారాల్లో ఉత్పత్తులను అభివృద్ధి చేయగలవని చెప్పారు. ఇది మార్కెట్ పరిణామాలను వేగంగా మార్చుతుందని ఆయన హెచ్చరించారు. ఈ వేగవంతమైన పరివర్తనంలో విజేతలతో పాటు ఓడిపోయే కంపెనీలు కూడా ఉంటాయని చాంబర్స్ హెచ్చరించారు. సాంకేతికతను స్థిరమైన పోటీ ప్రయోజనంగా మార్చుకోలేని కంపెనీలు పరాజయాన్ని ఎదుర్కోవడం సహజమని ఆయన చెప్పారు. యజమానులు కొత్త ఆవిష్కరణలకు తక్షణమే సరిపోయే సామర్థ్యంకలిగి >>2




# రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం కీలక హెచ్చరికలు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా రేషన్ కార్డుదారుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ముఖ్య ఉద్దేశ్యం-అర్హులైనవారికి మాత్రమే ప్రభుత్వ పథకాల లాభం చేకూరేలా చూడటం. గత కొన్నినెలలుగా కొంతమంది రేషన్ కార్డుదారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా, వరుసగా మూడు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని వారు, అలాగే ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయని వారు పెద్ద సంఖ్యలో ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. రేషన్ దుకాణాల్లో సరుకులు తీసుకోకపోయినా లేదా ఈకేవైసీ పూర్తి చేయకపోయినా వారి రేషన్ కార్డులను రద్దు చేయనున్నట్లు అధికారికంగా హెచ్చరికలు జారీ చేసింది. ఇది కేవలం హెచ్చరిక మాత్రమే కాదు, చర్యల దిశగా మొదటి అడుగు కూడా. ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబం న్యాయంగా తమ హక్కులు పొందాలనే ధ్యేయంతో వ్యవహరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత తీసుకువచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈకేవైసీని తప్పనిసరి చేశాయి. ఈ ప్రక్రియను పూర్తి చేయని వారి స్మార్ట్ కార్డులను అధికారులు నిలిపివేస్తున్నారు. వరుసగా మూడు నెలలు రేషన్ తీసుకోని వారిని అదేవిధంగా, వరుసగా మూడునెలలు రేషన్ తీసుకోని వారిని కూడా అనర్హులుగా పరిగణించి, వారి కార్డులను రద్దు చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. అందుకే కార్డుదారులు ప్రతి నెలా తప్పనిసరిగా సరుకులు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా గణాంకాలను పరిశీలిస్తే, ఇక్కడ మొత్తం 6,61,141 రేషన్ కార్డులు ఉండగా, కేవలం 5.72 లక్షల కుటుంబాలు మాత్రమే ప్రతినెలా బియ్యం తీసుకుంటున్నాయి. దాదాపు 14 శాతం మంది సరుకులు అందుకోవడం లేదని తేలింది. వారి స్మార్ట్ కార్డులను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు ఈ నేపథ్యంలో ఈకేవైసీ చేసుకోని వారి వివరాలను రేషన్ డీలర్ల ద్వారా సేకరించి, వారిస్మార్ట్ కార్డులనునిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చివరి విడత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రకాశం జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కొత్త కార్డులు, కుటుంబ సభ్యుల మార్పుల కోసం జిల్లాలో సుమారు 1.50 లక్షల దరఖాస్తులు రాగా, జులై నెలాఖరు నాటికి పరిశీలించిన 17 వేల దరఖాస్తులలో 14,296 మందిని అర్హులుగా గుర్తించి వారికి స్మార్ట్ కార్డులు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుతం సిద్ధమైన కార్డులను మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయాలకు తరలించారు. త్వరలోనే వీటి పంపిణీ ప్రారంభం కానుంది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, అక్టోబర్07:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కీలక మార్పులు చేసింది. ఉపాధి హామీతో అనుసంధాని ంచి, లబ్ధిదారులకు రూ.5లక్షల ఆర్థికసహాయంతో పాటు, జాబ్కార్డు ఉన్నవారికి 90 రోజుల పని కల్పిస్తుంది. రోజుకు రూ.307 చొప్పున అదనంగా రూ.27,630అందుతాయి. మరుగుదొడ్డికి రూ.12 వేలు. ఇంటి నిర్మాణ దశల వారీగా పనిదినాలు కేటాయిస్తారు. ఈ చర్యలతో ఇళ్లు వేగంగా పూర్తవడంతో పాటు, పేదలకు అదనపు ఆర్థిక భరోసా లభిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పథకంలోకీలక మార్పులు చేసింది. లబ్దిదారులకు తీపికబురు చెబుతూ. ఈ పద కాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. దీని ద్వారా ఇంటినిర్మాణానికి ఆర్థికసహాయంతోపాటు, జాబ్కా ర్డు కలిగిన లబ్ధి దారులకు అదనంగా90 రోజుల పనికల్పించ నుంది. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అందించే రూ.5 లక్షల ఆర్థిక సహాయం నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాలో జనుఅవుతుంది. ఉపాధి జాబ్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉపాధి



పనిరోజుకు రూ.307 చొప్పున 90రోజులకురూ. 27,630 ఖాతాల్లోజమ ఇంటిలబ్ధిదారులకు రోజుకు రూ.307 చొప్పున కూలీ లభిస్తుంది. ఈ విధంగా గరిష్ఠంగా 90 రోజులకు రూ.27,630 వారి ఖాతాల్లో అదనంగా జమ చేస్తారు. దీంతో పాటు, స్వచ్ఛ భారత్ పథకం కింద మరుగుదొడ్డి నిర్మించుకుంటే మరో రూ.12వేల ఆర్థికసహాయం కూడా అందుతుంది. ఉపాధి హామీ కింద కల్పించే 90 రోజుల పనిదినాలను నిర్మాణంలోని దశల ఆధారంగా కేటాయిస్తారు. ఇంటి బేస్మెంట్ స్థాయి వరకు 40 రోజులు, లెంటల్ స్థాయి వరకు 30 రోజులు, నిర్మాణం పూర్తయ్యాక >>2

## ఐపిఓ కు లలితా జ్యువెలరీ



**హైదరాబాద్, అక్టోబర్07:**దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఆభరణాల సంస్థగా పేరొందిన లలితా జ్యువెలరీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ త్వరలో తన తొలి పబ్లిక్ ఇష్యూతో స్టాక్ మార్కెట్‌లో అడుగు పెట్టడానికి సిద్ధమవుతోంది. మొత్తం రూ.1700 కోట్లసమీకరణ లక్ష్యంతోఈనురూపొందించారు. ఇందులో కంపెనీ ఫ్రెష్ ఈక్విటీ షేర్ల రూపంలో రూ.1200 కోట్లు సమీకరించనుంది. అదనంగా సంస్థ ప్రమోటర్ కిరణ్ ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.500 కోట్ల విలువైన షేర్లను విక్రయించను న్నారు. ఈ ఇష్యూ ద్వారా లలితా జ్యువెలరీ విస్తరణ ప్రణాళికలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, అలాగే డెబ్ట్ రీపేమెంట్‌కు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలనే లక్ష్యంతో ముందుకు వస్తోంది. ఈ కోసం సంస్థ ఇప్పటికే జూన్ నెలలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేసుకుంది. ఇటీవలే సెబీ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో ప్రక్రియకు అధికారికంగా దారి సుగమమైంది. మార్కెట్ విశ్లేషకుల ప్రకారం ఆభరణాల వ్యాపారంలో లలితా జ్యువెలరీకి ఉన్న విశ్వసనీయత, దక్షిణ రాష్ట్రాల్లో విస్తృత కస్టమర్ బేస్ కారణంగా ఇన్వెస్టర్లలో >>2

## నిన్నే పెళ్లాడతా అన్న భార్య.. ఆమెను చంపేసి.. భర్త ఏం చేశాడంటే?

**విజయవాడ, అక్టోబర్07:**పెళ్లంటే నూరేళ్ల పండుగ అంటారు. వివాహం స్వర్గంలో జరుగుతాయని పెద్దలంటారు. అంటే పెళ్లితో యువతి, యువకుడు జీవితాంతం ఒకరిపై ఒకరు ఆధారపడి, అనురాగా న్ని, ప్రేమను పంచుకుంటూ తమదైన అందమైన గృహాన్ని నిర్మించుకోవడమే కదా! సమాజానికి కుటుంబమేపునాది. సమాజం బాగుండాలి అంటే కుటుంబం బాగుండాలి. లేకపోతే సమాజం పాడైపోతే, దేశం పురోగభివృద్ధి కుంటుపడుతుంది. దేవుడు ఆనందంతో కూడిన వివాహవ్యవస్థను ఏర్పాటు చేశాడు. కానీ ఆధునిక కాలంలో కొంత 2మంది భార్యలు భర్త, పిల్లలు ఉన్నా మరొకడి పొందుకో సంతహతహలాడుతున్నారు. తద్వారా కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. ఓ వివాహితకు పెళ్లైముగ్గురు పిల్లలుఉన్నా..మరొకరి తో సంబంధం పెట్టుకుని, అతడిని పెళ్లాడని నిర్ణయించుకుంది. ఆ తర్వాత ఏం జరిగిందో మీరే చదవండి. ప్రియుడితో పెళ్లికి సిద్ధమైన భార్య



కాన్పూర్‌జిల్లాలోని బంబురిహా గ్రామానికి చెందిన బాబురామ్ 2009లో షాపూర్ కు చెందిన నాంకిని వివాహం చేసుకున్నాడు. వారికి చందన్, లాలి అనే ఇద్దరు కుమార్తె ఉన్నారు. ఆ తర్వాత తొమ్మిది సంవత్సరాల క్రితం నాంకి అతన్ని విడిచిపెట్టేసింది. అనంతరంబాబూరామ్‌మహారా జ్పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని సర్సౌల్ కు చెందిన శాంతిని రెండోపెళ్లి చేసుకున్నాడు. >>2

# కల్తీ దగ్గుమందు రాష్ట్రానికి రాలేదు

**విజయవాడ, అక్టోబర్07:**ఔషధాల నాణ్యతపై నిరంతరనిఘా కల్తీ దగ్గుమందు రాష్ట్రానికి రాలేదు. ఔషధాల నాణ్యతపై నిరంతర నిఘా ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ విజయవాడ :మధ్యప్రదేశ్, రాజస్థాన్లలో 12 మంది చిన్నారుల మరణాలకు దారితీసిన కల్తీ దగ్గు మందు సదరు కంపెనీ నుంచి రాష్ట్రానికి సరఫరా కాలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ స్పష్టంచేశారు. ఔషధదుకాణాలకు, ప్రభుత్వాసుత్రు లకు సదరు కంపెనీదగ్గు మందుపంపిణీ జరగలేదని వెల్లడించారు. తాజా పరిణామాలపై మంత్రి సత్యకుమార్ కుష్ట ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలనా ఇంచార్జి డైరెక్టర్ జనరల్, రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరీషా నివేదికలు అందచేశారు. కల్తీ దగ్గు మందు జాడ రాష్ట్రంలో లేనందున ఎవరూ ఆందోళన చెందాల్సిన



అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ సూచనలు అనుసరించి, రెండేళ్లలోపు ఉన్న చిన్నారులకు దగ్గు, జలుబుకు సంబంధించి ద్రవరూపంలో వైద్యులు మందులు సూచించొద్దని ఆదేశాలు పంపాలని అధికారులకు తెలిపారు. ఔషధ దుకాణాల వారికి సదరు కంపెనీ దగ్గు మందు సరఫరా జరిగినట్లు ఆనవాళ్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ల తనిఖీల్లో కనిపించలేదు. సదరు కంపెనీ నుంచిదగ్గు మందు పంపిణీ జరిగినట్లు దుకాణాల వారివద్ద ఇన్వాయిస్లు కనిపించలేదు. దగ్గు మందు బాక్సు లుదుకాణాల్లో కనిపించలేదు. డ్రగ్ ఇన్స్పెక్టర్ల ద్వారా తనిఖీల పరంపర ఇంకా జరుగుతూనే ఉంది. కాంచీపురంకి ఔషధనియంత్రణ పరిపాలనా డైరెక్టర్ జనరల్ ప్రధాన కార్యాలయంలోని అధికార యంత్రాంగం నిత్యంపర్యవేక్షిస్తోంది"అని ఇంచార్జి డైరెక్టర్ జనరల్‌గిరీషా ఆనివేదికలో పేర్కొ న్నారు. ప్రభుత్వాసుపత్రులకు సరఫరా చేసేందుకు కొనుగోలుచేసే మందుల్లో సదరు కంపెనీ కల్తీ మందు లేదు. రాష్ట్రంలో 4 రకాల కంపెనీల దగ్గుమందులు వాడుతున్నాం. కాంబినేషన్ ఫార్ములేషన్ కాకుండా సింగిల్ మాలిక్యూల్ సిరప్ మా సంస్థ ప్రభుత్వాసుపత్రులకు పంపిణీ చేస్తోంది. మధ్యప్రదేశ్, రాజస్తాన్ >>2

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

>> 20 రోజుల పనిని కల్పిస్తారు. ఒకవేళ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే.మిగిలిన పనిదినాలను వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగించేందుకు వెసులు బాటు కల్పించారు. వేతనాల చెల్లింపుల కోసం,చిత్రాలు తీసుకొని వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి. నిర్మాణం పూర్తైన తర్వాత పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించగానే లబ్దిదారు ఖాతాలో డబ్బులు జమ అవుతాయి.అయితే ఇందిరమ్మ లబ్ధిదా రులకు ఇంటి నిర్మాణ పనులు మినహా ఇతర ఉపాధి హామీ పనులు కేటాయిం చరాదని స్పష్ట మైన ఆదేశాలు జారీ అయ్యాయి.సెప్టెం బరు 15న వచ్చిన ఆదేశాల మేరకు అధికా రులు పరిశీలించగా.చాలామంది లబ్దిదారులకు ఇప్ప టికే జాబ్కార్డులు ఉన్నట్లు తేలింది. జాబ్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఆమో దించేలా చర్యలు తీసుకుంటారు. కొత్తగా పెళ్ల యిన మహిళకు ఇల్లు మంజూరైతే.అప్పటి కప్పు డు ఎంపీడీవో ద్వారా జాబ్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బంగారం ధరలు రికార్డు తర్వాత ధరలు తగ్గుతాయా?

>> 18 క్యారెట్ బంగారం ధర103 పెరిగి గ్రాముకు9,058గా నమోదైంది.2025 ఆరంభం నుంచి ఇప్పటివరకు బంగారం ధరలు దాదాపు 50 పెరిగాయి.దీని వెనుక జియోపాలిటికల్ ఉద్రిక్తతలు మరియు స్టాక్ మార్కెట్లో ఉత్కంఠ ప్రధాన కారణాలు.భారతదేశంలో వెండి ధరలు:అక్టోబర్ 6న వెండి ధర గ్రాముకు156 మరియు కిలోకు1,56,000కు చేరింది.పారిశ్రామిక డిమాండ్ పెరగడంతో వెండి ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి.భవిష్యత్తు అవుట్లుక్:సోమవారం రోజున బంగారం ధర ఔన్స్కు3,900 స్థాయిని దాటింది ఇది చరిత్రలో మొదటిసారి.ఈ పెరుగుదీకి అమెరికా ప్రభుత్వ షట్డౌన్, జపాన్లో రాజకీయ అస్థిరత, మరియు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతపై అంచనాలు కారణమని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్కు చెందిన విశ్లేషకుడు మనవ్ మోది పేర్కొన్నారు.2024లో 27 పెరుగుదీ తర్వాత,2025లో బంగారం ఇప్పటికే 45 పైగా పెరిగింది.కేంద్ర బ్యాంకుల కొనుగోలు,డిమాండ్,డాలర్ బలహీనత, మరియు పెట్టుబడిదారుల ఆసక్తి ఈ పెరుగుదీకి దోహదపడ్డాయి,"అని ఆయన తెలిపారు.ప్రస్తుతం బంగారం ఓవర్బాట్ స్థితిలో ఉన్నప్పటికీ,రాబోయే రోజుల్లో చిన్నపాటి ధర సవరణలు లాభాల వసూళ్ల కారణంగా మాత్రమే వస్తాయని, కానీ దీర్ఘకాల ధోరణి బలంగా కొనసాగుతుందని మార్కెట్స్ గ్లోబల్ స్ట్రాటజీ లీడ్ రాస్ మ్యాక్స్వెల్ వ్యాఖ్యానించారు.

## కల్తీ దగ్గుమందు రాష్ట్రానికి రాలేదు

>> రాష్ట్రాలలో కాంచీపురంకి చెందిన కంపెనీ శ్రీశాన్ ఫార్మస్యూటికల్స్ నుంచి కోల్డిఫ్ దగ్గు మందు కాంబినేషన్ రూపంలో సరఫరా జరిగింది.ఈ క్రమంలో డైఇథిలిన్ గ్లైకాల్ నిర్దిష్ట ప్రమాణాల కంటే అధిక మోతాదులో వాడిన కల్తీమందు ఆ రాష్ట్రాల్లో సరఫరా జరిగింది" అని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరిషా నివేదికలో వివరించారు.

## నిన్నే పెళ్లాడతా అన్న భార్య.

>> వీరికి ఇద్దరు కుమారులు అంకుష్,అర్పిత్ తోపాటు నిత్య అనే కుమార్తె ఉన్నారు.కొంతకాలం పాటు వీరంతా హ్యాపీగా జీవించసాగారు.అయితే గత రెండు నెలలుగా శాంతి ఘటంపూర్ కు చెందిన ఒక యువకుడితో ఫోన్లో గంటల తరబడి మాట్లాడేది.ఓ రోజు ఆమె తన ప్రియుడితో మాట్లాడుతూ త్వరలో పెళ్లి చేసుకుందాం అని చెప్పింది.ఆ మాటల్ని భర్త బాబూరామ్ విన్నాడు.అనంతరం ఆమెను ప్రశ్నించాడు."నా మొదటి భార్యను విడిచిపెట్టిన తర్వాత నిన్ను పెళ్లి చేసుకున్నాను, ఇప్పుడు నువ్వు మరొకరిని పెళ్లాడుతున్నావా? అని భర్త అడిగాడు. అందుకు ఆమె బదులిస్తూ నాకు మీతో జీవించడం ఇష్టం లేదు.నేను అతన్ని వివాహం చేసుకుంటాను అని భర్తకు ఖరాఖండిగా చెప్పేసింది భార్య.హత్యకు ప్రణాళిక భార్య మాటలతో బాబూరామ్ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. దీంతో వీరిమధ్య గొడవ జరిగింది.అనంతరం గొడవ చల్లారాక భోజనం చేసి అందరూ నిద్రపోయారు. కానీ బాబూరామ్ కు మాత్రం నిద్రపట్టలేదు. ఎలాగైనా తన భార్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో నిద్రపోతున్న భార్య శాంతి గొంతును స్కార్ఫ్ నులిమి చంపేశాడు.ఆ తర్వాత బాబూరామ్ సైతం అదే స్కార్ఫ్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతురాలి కుమార్తె ఉదయం లేచి చూసే సరికి తల్లి నేలపై చనిపోయి కనిపించింది. అదే సమయంలో తండ్రి దూలానికి వేలాడుతూ కనిపించడంతో భయంతో కేకలు వేసింది. వవెంటనే చుట్టుపక్కల వారు వచ్చి చూసి షాకయ్యారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు. తల్లి, తండ్రి ఇద్దరు మరణించడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. క్షణికావేశంలో, క్షణికమైన సుఖాల కోసం పక్కదారి పడితే కుటుంబాలు ఏవిధంగా నాశనమైపోతాయో ఉదాహరణ.

## ఎఐ రాకతో టాప్ కంపెనీలలో సగం మూతపడే అవకాశం

>> లేనప్పుడు, కొన్ని కంపెనీలు వృద్ధి చెందుతాయి,మరికొన్ని అదృశ్యమవుతాయని చాంబర్స్ పేర్కొన్నారు.ఉద్యోగాల విషయంలో,చాంబర్స్ ఇంటర్నెట్ కంటే ఐదు రెట్లు వేగంగా కదులుతోందని హెచ్చరించారు.కాబట్టిఉద్యోగాలు త్వరగా నాశనంఅవుతాయి.కొత్తపాత్రలు తుదిదశలో సృష్టించ బడతాయని ఆయన అంగీకరించినప్పటికీ, ఈ సర్దుబాటు సమయంలో చాలా మందికి తిరిగి విద్యా అవకాశం కల్పించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ముఖ్యంగా వైట్కలర్,బ్లూకలర్,ఎంట్రీలెవల్ ఉద్యోగాలు అత్యంత ప్రమాదంలోఉన్నాయని ఆయనపేర్కొన్నారు.ఈనేపథ్యంలో ప్రభుత్వాలు మరియుకంపెనీలువిద్యా,శిక్షణ వ్యవస్థలనుపునరాలోచనచేయాలనిచాంబర్స్ సూచించారు.కానీవ్యాపారాలనుపూర్తిగాపరిశీలిస్తే,సామర్థ్యాని లాభాలు పెంచడానికి,ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఉపయోగించవచ్చని ఆయన గుర్తించారు.అయితే,తనను త్వరగా ఆవిష్కరించుకునే కంపెనీలు మాత్రమే మనుగడ కొనసాగిస్తాయని చాంబర్స్ నమ్మకం వ్యక్తం చేశారు.మార్కెట్ కదలే వేగం,తమను తాము తిరిగి ఆవిష్కరించలేకపోతే వెనుకబడతారని"ఆయనహెచ్చరించారు.ప్రస్తుతవ్యాపారవాతావరణంఅత్యంతఅనిశ్చితమైనదని,స్వీకరణలో విఫలమైన నాయకులు,సంస్థలు తప్పక ఫెయిల్ అవుతారని చాంబర్స్ తెలిపారు.

## ఐపిఓ కు లలితా జ్యువెలరీ

>> మంచి ఆసక్తి నెలకొనవచ్చని అంచనా.గోల్డ్ రిటైల్ రంగంలో పెరుగుతున్న డిమాండ్, మరియు ఆన్లైన్ సేల్స్ విస్తరణ కూడా ఈ కు అనుకూలంగా మారవచ్చు.లలితా జ్యువెలరీ ప్రస్తుతం చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ, తమిళనాడులో రెండు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు, అలాగే దేశవ్యాప్తంగా 56 బ్రాంచులు కలిగి ఉంది.ముఖ్యంగా తమిళనాడు,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో ఈ సంస్థకు విస్తృత వ్యాపార నెట్వర్క్ ఉంది. కస్టమర్ ట్రస్ట్,డిజైన్ ఇన్నోవేషన్, మరియు ట్రాన్స్పరెన్సీతో ఈ సంస్థకు సుస్థిరమైన మార్కెట్ ఇమేజ్ ఏర్పడింది.ద్వారా సమీకరించబోయే నిధులతో దేశవ్యాప్తంగా మరిన్ని బ్రాంచులు ప్రారంభించాలనే వ్యూహంతో లలితా జ్యువెలరీ ముందుకు సాగుతోంది. ఈ ।శివీ విజయవంతమైతే, భారత ఆభరణాల మార్కెట్లో ఈ కంపెనీ కొత్త దశను ప్రారంభించబోతోందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

>> క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమని ఎలీ లిల్లీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్ తెలిపారు.ఔషధాల తయారీ,సరఫరా సామర్థ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ఔషధాల తయారీ, సరఫరా సామర్థ్యాన్ని పెంచేందుకు భారీగా పెట్టుబడులు పెడుతున్నాం. హైదరాబాద్ హబ్ నుంచి దేశంలోని మా కాంట్రాక్ట్ తయారీ నెట్వర్క్ను పర్యవేక్షిస్తాం" అని ఆయన వివరించారు.ఈ కొత్త కేంద్రం ద్వారా తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఫార్మా రంగ నిపుణులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని,త్వరలోనే ఇంజినీర్లు, సైంటిస్టులు, ఇతర నిపుణుల నియామకాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,ఎలీ లిల్లీ విస్తరణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని అన్నారు.హైదరాబాద్ ఫార్మా రంగానికి మొదటి నుంచి కేంద్రంగా ఉందనిఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో తెలంగాణ ముందుండటం వల్లే ఇలాంటి ప్రపంచస్థాయి సంస్థలు ఆకర్షితులవుతున్నాయని తెలిపారు.హైదరాబాద్ ఫార్మా రంగానికి మొదటి నుంచి కేంద్రంగా ఉందని, దేశంలోని బల్క్ డ్రగ్స్లో 40 శాతం ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఎలీ లిల్లీ సంస్థకు ఇప్పటికే గురుగ్రామ్, బెంగళూరు నగరాల్లో కార్యకలాపాలు ఉన్నాయి.ఈ ఏడాది ఆగస్టులోనే హైదరాబాద్ లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ను కూడా ప్రారంభించింది.ఆ సమయంలో మంత్రి శ్రీధర్ బాబు జరిపిన చర్చలు,తాజాగా సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశం ఫలించడంతో ఈ భారీ పెట్టుబడికి మార్గం సుగమమైంది.

## టాటాగ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో మంత్రి లోకేష్ భేటీ

>> ఏర్పాటు చేసి, తూర్పుతీరంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్లో సాఫ్ట్ వేర్ డిఫైండ్ వెహికిల్స్,అటానమస్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీస్, ఆధారిత మొబిలిటీ,మెడ్క ఇన్నోవేషన్ల వంటి రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించండి.టాటా ఆటోకాంప్ ఆధ్వర్యాన శ్రీసిటీలో ఎలక్ట్రిక్ వాహన భాగాలు, అధునాతన కంపోజిట్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించే అవకాశాలను అన్వేషించండి. ఇందుకు అవసరమైన భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్ఫ్రాస్ట్రక్చర్ను ప్రభుత్వం అందిస్తుంది. పెట్టుబడి పరిమాణాన్ని ఆధారంగా తీసుకుని ఇవి, ఎలక్ట్రానిక్ భాగాల తయారీ విధానంలో ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది.శ్రీసిటీలో ఇంజనీరింగ్ సెంటర్ను ఏర్పాటు చేయడానికి అవకాశాలను పరిశీలించండి.టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ నేతృత్వాన ఆంధ్రప్రదేశ్లో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సంబంధించిన ఉత్పత్తి యూనిట్ను స్థాపించడానికి అవకాశాలను అన్వేషించండి.రక్షణ,భద్రతా వ్యవస్థల రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటులో ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండి. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్లో ఓసాట్ సదుపాయం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించండి. ఇందుకోసం అవసరమైన భూమిని కోరుకున్న ప్రదేశంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

# బస్సు ఛార్జీల పెంపు రద్దు చేయాలి




**హైదరాబాద్,అక్టోబర్07:** హైదరాబాద్ సిటీ బస్సుల కనీసఛార్జీని ఒక్కసారిగా రూ.10పెంచడం పేద, మధ్యతరగతిప్రజలపై నేరుగాభారం మోపుతుందని, ప్రభుత్వం వెంటనే బస్సు ఛార్జీల పెంపును రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్రావు అన్నారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిందని,హైకోర్టులో అదే అంశంపై కేసు పెండింగ్లో ఉన్నప్పుడు సుప్రీంకోర్టు,ముందుగా హైకోర్టులో వాదనలు వినిపించాలి అని చెప్పడం సహజ ప్రక్రియ ఎన్.రాంచందర్రావుఅన్నారు.అయితే కాంగ్రెస్ మంత్రులు పెద్ద హడావుడి చేసి ఏదో సాధిస్తామంటూ తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళ్లారన్నారు.దీనిపై క్రే రాజకీయంగా ప్రయత్నిస్తూ, ఏదో సాధించాం అని న్న కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, హైకోర్టులో న్యాయనిపుణులతో వాదనలు వినిపించి బిసిలకు న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో డిస్మిస్ కావడానికి కారణం హైకోర్టులో కేసు పెండిం గ్లో ఉండటం మాత్రమే అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కావాలని బిజెపి మొదటి నుండి కోరుతుందన్నారు.అందుకు మద్దతు ఇచ్చామని,కట్టుబడి ఉన్నామన్నారు. ఆర్టీసి బస్సు చార్జీలపెంపు దారుణం అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,పేద,మధ్యతరగతి వర్గాలపై సిటీ బస్సు చార్జీల పెంచి భారం మోపిందన్నారు. ఒక చేతితో ఇచ్చి,మరో చేతితో లాక్కోవడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ పాలసీ అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికకు అభ్యర్థి ఎంపికకు అభిప్రాయాలు సేకరించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని,ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ఎం.ధర్మారావు,మాజీఎంపిరాములు,కోమల ఆంజనేయులు ఉన్నారన్నారన్నారు.కమిటీ ద్వారా పార్టీ నాయకుల అభిప్రాయాలను సేకరించి,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేసి ప్రకటిస్తామన్నారు.భారతీయ జనతా పార్టీలో చేరికలు మహేశ్వరం నియోజకవర్గం నుంచి ముస్లిం మైనారిటీ కమ్యూనిటీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు కొత్తగా పార్టీలో చేరినవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ముస్లిం మైనారిటీలు లబ్ధి పొందుతున్న నేపథ్యంలో, బిజెపిలో పెద్ద ఎత్తున చేరికలు కొనసాగు తున్నాయన్నారు.

# టమోటా ధరలపై మంత్రి అచ్చెన్నాయుడు భరోసా



**లెవంచెరి,అక్టోబర్06:** విజయవాడ టమోటా ధరలపై రైతులు ఆందోళన పడాల్సిన అవసం లేదని వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు అన్నారు.ఆయన కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాప్తాడు మార్కెట్ లో టమోటా ధరలు గరిష్టం రూ.18,కనిష్ఠం రూ.9,మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి వివరించారు.30 నుండి 40 మెట్రిక్ టన్నులు మించి పత్తికొండ మార్కెట్ సరుకు రాదు, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా చేరుకుంది.రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారు.అది సరికాదన్నారు.ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు.పత్తికొండ మార్కెట్ ఈ రోజు పత్తికొండ మార్కెట్ లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్ కి 10 మెట్రిక్ టన్నులు,రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తాము.తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు సరుకు ఎగుమతి వర్షాల వల్ల తగ్గింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించామన్నారు.రాప్తాడు మార్కెట్ కి 3000 మెట్రిక్ టన్నులు రాగా అందులో కేజీ టమోటా గరిష్టంగా 18 రూ,కనిష్టంగా 9 రూ జరిగింది..టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తుంది, ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ఆదుకుంట్నుదని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

# పిజి మెడికల్ ఇన్ సర్వీస్ కోటాలో 20సీట్లు




**విజయవాడ, అక్టోబర్06:** రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ విజయవాడ : ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల డిమాండ్ మేరకు పీజీ ఇన్ సర్వీస్ కోటాలో 20 శాతం సీట్లను ఈ ఏడాదికి క్లినికల్లోని అన్ని విభాగాల్లో కలిపి కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. వైద్యుల టైంబౌండ్ పదోన్నతులు,ట్రైబల్ అలవెన్స్,ఇతర సర్వీస్ వ్యవహారాల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.విజయవాడలోని డైరెక్టర్ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రధాన కార్యాలయంలో ఆందోళనలో ఉన్న పీహెచ్సీ శిబిది వైద్యుల సంఘం ముఖ్య నేతలతో ఆదివారం వీరపాండియన్ చర్చించారు.15 సీట్లను క్లినికల్ కేటగిరిలోని అన్ని విభాగాల్లో కలిపి కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మీరు పునఃపరిశీలన చేయాలని కోరారు.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మధ్య చర్చలు జరిగాయి.ఈ మేరకు 15 కు బదులు 20 సీట్లను పీజీ ఇన్ సర్వీస్ కోటాలో కేటాయించేందుకు అంగీకారం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు వెలువడుతాయి. వెంటనే విధుల్లో చేరాలని కోరుతున్నా అని వీరపాండియన్ సంఘం నేతలకు తెలిపారు. అయితే 20 సీట్లను కేటాయించడాన్ని 2030వరకు కొనసాగించాలని వైద్యులు పదేపదే డిమాండ్ చేయగా ప్రభుత్వం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని వీరపాండియన్ స్పష్టంచేశారు. సంఘం నేతలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని తాము ఆమోదించడంలేదని, యథావిధిగా ఆందోళనలు కొనసాగిస్తామని చెప్పి, అక్కడి నుంచి నిష్క్రమించారు. వైద్యుల తీరుపట్ల కమిషనర్ వీరపాండియన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు.అన్ని కోణాల నుంచి పరిశీలించిన అనంతరమే ప్రభుత్వం 20 సీట్ల కేటాయింపుపై నిర్ణయాన్ని తీసుకుంది.తదుపరి సంవత్సరాల్లో ఈ కోటాను ఎలా అమలుచేయాలన్న దానిపై సమగ్రంగా అధ్యయనం చేసి, విధానపరమైన నిర్ణయాన్ని వచ్చేనెలలోగాతీసుకుంటుందని తెలియచేసినావైద్యులు పట్టించుకోవడంలేదు. ఈ ఏడాది నవంబరు నుంచి 2027 నవంబరు మధ్య కలిపి 1,089 మంది పీజీలు తిరిగివిధుల్లోనికి వస్తారు.వీరుజిల్లా,ప్రాంతీయ,సామాజిక,బోధనాసుపత్రుల్లో నియామకాలు చేపట్టినప్పుడు స్పెషాల్టీ వైద్యులుగా చేరతారు.అందుకు తగ్గ ఖాళీలు ఉండని పరిస్తితి ఈ పరిస్థితుల్లో ఇన్సర్వీస్ కోటా ఎలా ఉండాలన్న దానిపై చర్చించేందుకు తగిన వ్యవధి అవసరం వైద్యులు అర్ధంచేసుకోవాలి.103 పోస్టు కంటే ఎక్కువగా.పీజీ ఇన్ సర్వీస్ కోటా అమలు ఎలా ఉండాలన్నదానిపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ 2025 26 సంవత్సరానికి సంబంధించి బోధనాను పత్రుల్లో 100 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 3 మాత్రమే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.దీని ప్రకారం 103 పోస్టులకు సంబంధించి మాత్రమే ఇన్ సర్వీస్ కోటా ఈ ఏడాదికి అమలు చేయాలి.కానీ,వైద్యులసంఘం విజ్ఞప్తి మేరకు ఉదారంగా వ్యవహరించినందున 15శాతం ప్రకారం 196 మందికి ఇన్ సర్వీస్ కోటాలో సీట్లు లభించేవి ఇప్పుడు 20శాతం కు పెంచినందున 258 మంది ప్రయోజనం పొందుతారు. మరోవైపు 2028 నాటికి 330 పోస్టు సర్ప్లస్ అవుతాయి. రోగులకు వైద్య సేవలు అందించడం ముఖ్యమైనందున పోస్టుల భర్తీని జీరో వెకెన్సీ కింద ఎప్పటికప్పుడు చేబడుతున్నాం భవిష్యత్తులో ఖాళీ అయ్యే వైద్యుల పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ఇన్సర్వీస్ కోటా ఉండాలని కొద్దికాలం కిందట నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ మేరకు 7 క్లినికల్ స్పెషాల్టీల్లో 15 కోటా కింద సీట్లు భర్తీ చేయాలని తొలుత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే చర్చల సందర్భంగా పీహెచ్సీ వైద్యుల సంఘం విజ్ఞప్తి మేరకు అన్ని స్పెషాల్టీ కోర్సుల్లో 15 సీట్ల భర్తీ చేస్తామని చెప్పాం వారి కోర్కె మేరకు మళ్లీ 15 ను 20 చేస్తామని హామీ ఇచ్చినా వైద్యులతీరు మారడంలేదు.ఇన్సర్వీస్ కోటా అమలుతో ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు సేవలు చేయాల నుకునే డైరెక్ట్ పీజీ వైద్యులకు అవకాశాలు తగ్గుతున్నాయి. వైద్యుల నియామక నోటిఫికే షన్లో ఎక్కడా కూడా ఇన్సర్వీసు కోటా పీజీ సీట్ల గురించి పేర్కొనడంలేదు. టైం బౌండ్ పదోన్నతులు, ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇంక్రిమెంట్లు గురించి చర్చించి, ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీ వేశామని వీరపాండియన్ వివరించారు.

## గ్రెటా పై ట్రాంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

**వాషింగ్టన్,అక్టోబర్07:** ప్రముఖ పర్యావరణ కార్యకర్త గ్రెటా థన్బర్గ్ పై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ వర్షం ట్రాంప్ కురిపించారు.గ్రెటాకు కోప నియంత్రణ సమస్య ఉందని, తక్షణమే వైద్యుడిని సంప్రదించాలని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.ఆమెను సమస్యలు సృష్టించేవ్యక్తి గాఅభివర్ణిస్తూ, పర్యావరణం పట్ల ఆమె ఆసక్తి తగ్గిపోయిందని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఆమె చాలా ఆగ్రహంగా,అసహనంగా ఉంటుంది.అంత చిన్న వయసులో ఇంత కోపంఎందుకో అర్థం కావడంలేదు,అనిట్రంప్ అన్నారు.ఇటీవల గాజా ప్రజలకు మద్దతుగా వెళ్లిన గ్రెటాను ఇజ్రాయెల్ పోలీసులు అదుపులోకి తీసుకుని దేశం నుంచి బహిష్కరించిన ఘటన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతసంతరించుకుంది.గాజాఘటన,అంతర్జాతీయప్రతిస్పందనలుగాజాపై ఇజ్రాయెల్ విధించిన నౌకా దిగ్బంధనానికి వ్యతిరేకంగా గ్లోబల్ సుముద్ ఫ్లోటిల్లా పేరుతో ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా పడవల్లో కార్యకర్తలు గాజాకు బయలుదేరారు. ఈ బృందంలో గ్రెటాతో పాటు ఫ్రాన్స్కు చెందిన నలుగురు పార్లమెంట్ సభ్యులు కూడా ఉన్నారు. కానీ గత శుక్రవారం ఇజ్రాయెల్ నౌకాదళం ఆ పడవలను అడ్డగించి, దాదాపు 450 మందిని అదుపులోకి తీసుకుంది. వీరిలో గ్రెటా సహా 160 మందిని దేశం నుంచి బహిష్కరించి, వారు అనంతరం గ్రీస్కు చేరుకున్నారు.ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ ప్రకటన ప్రకారం, ఆ పడవల్లో ఎలాంటి సహాయ సామగ్రి లేవని, అవి హమాస్కు మద్దతుగా జరిపిన రాజకీయ ప్రదర్శన అని పేర్కొంది.ఈ కార్యక్రమానికి హమాస్ నిధులు సమకూర్చినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని కూడా వెల్లడించింది. మరోవైపు, గాజాలో యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో ఈజిప్టులో శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయి.ఈ సమావేశంలో హమాస్, ఇజ్రాయెల్,అమెరికా ప్రతినిధులతో పాటు ఖతార్,టర్కీ,యూఏఈ,సౌదీ అరేబియా వంటి దేశాలు కూడా పాల్గొంటున్నాయి.ట్రంప్ ప్రతిపాదించిన 20 పాయింట్ల శాంతి ప్రణాళిక పై చర్చలు జరగనున్నాయి. ఈ చర్చల ద్వారా గాజాలో శాంతి నెలకొని,ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గుతాయని అంతర్జాతీయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## ఢిల్లీలో భారీ ఎర్రచందనం స్మగ్లింగ్




**హైదరాబాద్, అక్టోబర్07:** ఎర్రచందనం అక్రమ రవాణాపై ఢిల్లీ పోలీసులు మరోసారి కఠిన చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్లోని తిరుపతి అడవుల నుండి అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలను గుర్తించి,ఢిల్లీలో ఎస్టిఎఫ్ అధికారులు దాడి చేశారు.ఈ ఆపరేషన్లో సుమారు 10 టన్నుల ఎర్రచందనంను స్వాధీనం చేసుకున్నారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మార్కెట్లో ఈ దుంగల విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా.తిరుపతి నుండి ఢిల్లీ వరకు రహస్య రవాణా ఈ స్మగ్లింగ్ రాకెట్ వెనుక ఉన్న గ్యాంగ్ గత కొంతకాలంగా దక్షిణ భారత రాష్ట్రాల నుండి ఢిల్లీ మరియు ఇతర ఉత్తర భారత నగరాలకు ఎర్రచందనం తరలిస్తోందని తెలుస్తోంది.సాధారణంగా ట్రక్కులు, లారీలలో ఇతర సరుకుల కింద దుంగలను దాచిపెట్టి రవాణా చేసే పద్ధతిని స్మగ్లర్లు ఉపయోగిస్తున్నారని పోలీసులు గుర్తించారు.సౌత్ ఈస్ట్ ఢిల్లీకి చెందిన ఎస్టిఎఫ్ బృందం విశ్వసనీయ సమాచారం ఆధారంగా ప్రత్యేక మిషన్ చేపట్టి, ఇద్దరు ప్రధాన స్మగ్లర్లను అరెస్ట్ చేసింది. వారిని విచారణ కోసం పోలీస్ కస్టడీలో ఉంచారు.ఈ అరెస్టులు ఆధారంగా పెద్ద నెట్వర్క్ బహిర్గతం కావచ్చని అధికారులు భావిస్తున్నారు.దర్యాప్తు ప్రకారం,ఈ గ్యాంగ్ ఎర్రచందనాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పంపించే ప్రయత్నంలో ఉందని,ముఖ్యంగా చైనా మరియు దక్షిణాసియా దేశాలకు స్మగ్లింగ్ జరుపుతున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు జరగబోయే విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా,స్మగ్లింగ్ చైన్లో ఉన్న ఇతర వ్యక్తులను కూడా గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది.

## బండి నడుపుతూ పాటలు వింటున్నారా?



**హైదరాబాద్, అక్టోబర్07:** హైదరాబాద్ నగరంలో వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు కొత్తగా కఠిన హెచ్చరికలు జారీ చేశారు.నగర ట్రాఫిక్ పోలీసులు ప్రకటించిన ప్రకారం.వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ఫోన్లో వీడియోలు చూడడం,హెడ్ఫోన్లలో పాటలు వినడం వంటి చర్యలు తీవ్ర ప్రమాదకరమైన విగా పరిగణించబడతాయి.ఇటువంటి ప్రవర్తన రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రధాన కారణమని పోలీసులు హెచ్చరించారు. రోడ్డు మీద డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ పూర్తి దృష్టివాహనం నడపడం మీదే కేంద్రీకరించాలని, ఇతర దృష్టి మళ్లించే పనులు పూర్తిగా నివారించాలని సూచించారు.పోలీసుల ప్రకారం. ఈ నియమం ఆటో,క్యాబ్ డ్రైవర్లు,బైక్ ట్యాక్సీ డ్రైవర్లువంటి ప్రజా రవాణా వాహనదారులపైనా వర్తిస్తుంది. ప్రయాణికుల ప్రాణ భద్రతను కాపాడడం వారికి ప్రాధాన్యత కావాలని ట్రాఫిక్ విభాగం అధికారులు స్పష్టం చేశారు. ఇటీవల నగరంలో జరిగిన కొన్ని ప్రమాదాల విశ్లేషణలో డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకం, మ్యూజిక్ వినడం, వీడియోలు చూడడం వంటి అలవాట్లు కారణమని తేలినట్లు సమాచారం. అందుకే, రోడ్లపై ఇలాంటి నిరక్ష్య ప్రవర్తనను అరికట్టేందుకు ప్రత్యేకపర్యవేక్షణచేపట్టనున్నారు. సీసీటీవీ కెమెరాల ద్వారా వాహనదారుల కదలికలను పరిశీలించి, ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు,భారీ జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు.పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ.డ్రైవింగ్అనేది పూర్తిఏకాగ్రతతోచేయాల్సిన బాధ్యతాయుతమైన పని" అని అన్నారు.ఒక క్షణం మొబైల్ఫోన్ వైపు చూసినా,అది ప్రమాదానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో,చిన్న తప్పిదం కూడా ప్రాణ నష్టానికి కారణమవుతుందన్నారు.రోడ్డు సురక్షత అందరి బాధ్యత అని, డ్రైవర్లు తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడేలా జాగ్రత్తగావ్యవహరించాలని సూచించారు.మొత్తంమీద,హైదరాబాద్ పోలీసులు తీసుకున్న ఈ చర్య డ్రైవింగ్ సంస్కృతిలో మార్పు తీసుకురావడానికి, మరియు రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఒక కీలక ముందడుగుగా మారనుంది.గ్రత్త తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.





## రుచి, ఆరోగ్యం, మరియు పోషక విలువల గొప్ప సమ్మేళనం



**న్యూఢిల్లీ, అక్టోబర్07:** ప్రకృతి మనకు అందించే పండ్లు, కూరగాయలు మరియు ఇతర ఆహార పదార్థాలు ఆరోగ్యాన్ని కాపాడడమే కాక, రుచికరంగా ఉండడం వల్ల ఆకలిని తీర్చగలవు.వీటిలో రాంబుటాన్ ప్రత్యేక స్థానం కలిగి ఉంది.ఇది లిచీ పండువంటిఆకారంలో,ఎక్కువగాకేరళ,కర్ణాటక, తమిళనాడు వంటి దక్షిణ భారత రాష్ట్రాల్లో లభిస్తుంది.చిన్నదైన రాంబుటాన్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.రాంబుటాన్ ఆరోగ్య ప్రయోజనాలు,జీర్ణ, చర్మం రాంబుటాన్ పండువిటమిన్‌ది,ఐరన్,ప్రోటీన్,ఫైబర్,ఖనిజాలు ,కాల్షియం,విటమిన్ తీ3 మరియు యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో,శరీరం నుంచి విషాలను తొలగించడంలో,కంటి ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది.అధిక ఫైబర్ ఉన్నందున ఇది మలబద్ధకం నివారించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రాంబుటాన్‌లో నీటి శాతం ఎక్కువగా ఉండడం వలన, ఇది మూత్రపిండాల్లో రాళ్లఏర్పాటును తగ్గించడంలో,శరీర హైడ్రేషన్‌ను మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది.ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లుచర్మ ఆరోగ్యాన్ని రక్షించి,ముడతలను తగ్గించడంలో,శరీర గాయాలను వేగంగా నయం చేయడంలో సహాయపడతాయి.అధిక యాంటీ ఆక్సిడెంట్ల వల్ల రాంబుటాన్ క్యాన్సర్ కణాల నుండి రక్షణ కల్పిస్తుంది,వాపును తగ్గిస్తుంది, ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తటస్థం చేస్తుంది.దీనిని కాలేయక్యాన్సర్ చికిత్సలో కూడా ఉపయోగించవచ్చునని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రతిరోజూ 5 రాంబుటాన్ పండ్లను తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.రాంబుటాన్ హృదయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి,గుండెపోటు,రక్తపోటు సమస్యలను నివారిస్తుంది.అదనంగా,మధుమేహం ఉన్నవారికి కూడా ఇది కొంతమేర ఉపయోగకరంగా ఉంటుంది,కానీ మితంగా తినాలి.రాంబుటాన్‌లో భాస్వరం మోతాదుతో ఉండటం ఎముకల ఆరోగ్యానికి,కండరలమన్న కానికితోడ్పడుతుంది. గర్భిణీస్త్రీలు, అధిక రక్తపోటు,మధుమేహ వ్యాధిగ్రస్తులు రాంబుటాన్‌ను పరిమిత మోతాదులో మాత్రమే తినాలి.

## వామ్మో ఒకే వ్యక్తికి 1,638 క్రెడిట్ కార్డులు



**హైదరాబాద్, అక్టోబర్07:** భారతదేశానికి చెందిన మనీశ్ ధామేజా అనే వ్యక్తి ప్రపంచవ్యాప్తంగా అరుదైన రికార్డు సృష్టించారు.ఆయన దగ్గర ప్రస్తుతం 1,638 వాలిడ్ క్రెడిట్ కార్డులు ఉండటంతో,ఈ అసాధారణమైన అంశాన్ని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించింది.సాధారణంగా ఒక వ్యక్తి దగ్గర రెండు లేదా మూడు క్రెడిట్ కార్డులు ఉంటే చాలు అనిపిస్తుంది.అయితే మనీశ్‌కు మాత్రం క్రెడిట్ కార్డులపై ఒక ప్రత్యేకమైన ఆసక్తి ఉంది.ఆయనకు వివిధ బ్యాంకులు,ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్ల నుంచి వచ్చిన కార్డుల కలెక్షన్ వేర్వేరు రంగులు, డిజైన్లు,ఫీచర్లతో ఆకట్టుకునేలాఉంటుంది.ఆయన మాట్లాడుతూ.నాకు క్రెడిట్ కార్డ్స్ అంటే చాలా ఇష్టం.వాటిద్వారావచ్చేరివార్డ్స్,క్యాష్‌బ్యాక్‌లు,ట్రావెల్ పాయింట్స్ అద్భుతంగా ఉంటాయి" అని తెలిపారు.మనీశ్ ధామేజా ఈ కార్డులను కేవలం సేకరణకే కాకుండా, ఉపయోగకరంగా కూడా మలచుకున్నారు. ముఖ్యంగా పాత నోట్ల రద్దు సమయంలో (డీమోనిటైజేషన్) ఆయన వద్ద ఉన్న క్రెడిట్ కార్డులు చాలా ఉపయోగపడ్డాయని చెబుతున్నారు.ఆ సమయంలో లిక్విడ్ క్యాష్ లేకపోయినా,నాకు లావాదేవీలు ఆగలేదు. ఎందుకంటే నాకున్న క్రెడిట్ కార్డులు నాకు ఆర్థిక సహకారం అందించాయి" అని ఆయన వెల్లడించారు.ఇది మాత్రమే కాదు,మనీశ్ దగ్గర 10 లక్షలకుపైగా నాణేలు (కాయిన్స్)



సేకరించినందుకు మరో గిన్నిస్ రికార్డు కూడా ఉంది.అంటే ఆయనకు మోనటరీ కలెక్షన్‌పై ప్రత్యేకమైన అభిరుచి ఉందని చెప్పాలి.అయితే చట్టపరంగా లేదా బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి దగ్గర ఎన్ని క్రెడిట్ కార్డులైనా ఉండవచ్చు.దానికి ఎటువంటి పరిమితి లేదు.కానీ,వాటిని సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం ఉండాలి.బిల్స్ టైమ్‌లో చెల్లించకపోతే,అధిక వడ్డీభారాలు, క్రెడిట్ స్కోర్‌పడిపోవడంవంటిసమస్యలురావచ్చు.మనీశ్ ధామేజా మాత్రం తన కార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ,ఫైనాన్షియల్ డిసిప్లిన్‌కి ఆదర్శంగా నిలిచారు.ఆయన కథ,ఆర్థికంగా తెలివిగా వ్యవహరించడం ఎంత ముఖ్యమో యువతకు ఒక ప్రేరణగా మారింది.

## రిషబ్ శెట్టి కష్టానికి ప్రతిఫలం




**టాలీవుడ్, అక్టోబర్07:** ఏ రంగంలోనైనా ఎదగాలంటే కృషి తప్పనిసరిగా అవసరం.ఆ కష్టాన్ని గుర్తించి, ఆదరించి, ప్రోత్సహించే వారు కూడా ఉండాలి.కలలని నిజం చేసుకోవడానికి కొంతమంది మాత్రమే పట్టుదల చూపుతారు.ఈ జాబితాలో ఇప్పుడు రిషబ్ శెట్టి కూడా చేరిపోయాడు. ఆయన "కాంతార చాప్టర్ 1ద్వారా సాధించిన విజయమే నిదర్శనం.రిషబ్ శెట్టి కెరీర్ సాధారణంగానే ప్రారంభమైంది.2012 లో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి ఆయన ప్రతి అవకాశాన్ని ఉపయోగించి,నటుడు,దర్శకుడు,నిర్మాతగా ప్రయత్నిస్తూ వచ్చారు. ఒక్క హీరోగా హిట్ సాధించడం వేరు,ఇండస్ట్రీలో సుదీర్ఘంగా గుర్తుండే హిట్ సాధించడం వేరు."కాంతార చాప్టర్ 1ఈ లక్ష్యాన్ని ఆయన సాధించడం విశేషం.కాంతార సినిమా కేవలం కథా విజయం మాత్రమే కాక, రిషబ్ శెట్టి తన కృషి, పట్టుదలతో సాధించిన సాధనకు నిదర్శనంగా కూడా నిలుస్తుంది.

## రోహిత్, కోహ్లీ దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనాల్సిన అవసరం ఉందన్న ఇర్ఫాన్ పఠాన్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 07:** టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు రెండు ప్రధాన స్తంభాలుగా నిలిచిన ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల భవిష్యత్‌పై మరోసారి చర్చ మొదలైంది.2027 వన్డే ప్రపంచ కప్ (2027లో వీరు పాల్గొంటారా లేదా అన్న ప్రశ్న చర్చనీయాంశమైంది.ఈ అంశంపై మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ తరుణంలో వీరు 2027 ఆడాలనుకుంటే,మ్యాచ్ ప్రాక్టీస్ అనే అంశం ప్రధాన సవాలుగా మారుతుందని ఇర్ఫాన్ అభిప్రాయపడ్డారు.ఈ సవాలును అధిగమించాలంటే,రోహిత్, కోహ్లీ దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనాల్సిన అవసరం ఉందని సూచించాడు.ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ.రోహిత్ తన ఫిట్‌నెస్‌పై చాలా శ్రద్ధ చూపించాడు.కానీ రెగ్యులర్ క్రికెట్ ఆడకపోతే,ఆటలో ఉండే మ్యాచ్ టచ్ కోల్పోతారు. వారు టీ20లు ఆడటం లేదు,టెస్టులకు కూడా వీడ్కోలు పలికారు. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు.ప్రపంచ కప్‌కు ముందు భారత్ ఎక్కువ వన్డేలు ఆడదు.రోహిత్, కోహ్లీ ఇప్పటి నుంచే తగిన సన్నాహాలు టోర్నీకి ముందు సరైన ప్రాక్టీస్ లేకపోతే అది వారి ప్రదర్శనపై ప్రభావం చూపవచ్చు,"అని పఠాన్ అన్నారు.ఇర్ఫాన్ తన వ్యాఖ్యల్లో,ఫిట్‌నెస్ ఒక్కటే సరిపోదు.నిరంతరంగా మ్యాచ్‌లుఆడితేనే ఆటతీరును మెరుగుపర్చుకోవచ్చు.ఆ విషయంలో దేశవాళీ టోర్నీలు చాలా



ఉపయోగపడతాయి.2027 వరల్డ్ కప్‌లో ఆడాలన్న లక్ష్యంతో ఉన్న రోహిత్,కోహ్లీ ఇప్పటి నుంచే తగిన సన్నాహాలు మొదలు పెట్టాలి," అని అభిప్రాయపడ్డాడు.ఛాంపియన్స్ ట్రోఫీతర్వాతరోహిత్, విరాట్ అంతర్జాతీయ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నా,త్వరలో మళ్లీ అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు వీరిద్దరినీ ఎంపిక చేశారు.అయితే ఈ సిరీస్‌లో రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించి ఆ బాధ్యతలను యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు.

## ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ నాయకత్వం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 07:** మిచెల్ మార్ష్ భారత్‌తో సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్లు ప్రకటించాయి–కమిన్స్‌కు విశ్రాంతి, మార్ష్ కెప్టెన్‌గా,భారత్‌తో త్వరలో ప్రారంభం కానున్న పరిమిత ఓవర్ల సిరీస్‌ల కోసం ఆస్ట్రేలియా తమ వన్డే,టీ20 జట్లను ప్రకటించింది.రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు విశ్రాంతి ఇచ్చడంతో ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ ఈ సిరీస్‌లకు నాయకత్వం వహించనున్నాడు.సుదీర్ఘ విరామం తర్వాత స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. పలువురు సీనియర్ ఆటగాళ్లకు సెలెక్టర్లు విశ్రాంతి ఇచ్చారు, గాయం కారణంగా టీ20లకు గ్లెన్ మ్యాక్స్‌వెల్ అందుబాటులో లేరు.వన్డే సిరీస్ :అక్టోబర్ 19న పెర్త్‌లో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది.స్టార్క్‌కు ఇది సీజన్‌లో తొలి అంతర్జాతీయ సిరీస్. గత దక్షిణాఫ్రికా పర్యటనకు పనిభారం కారణంగా అతను దూరంగా ఉన్నాడు. గాయాల నుంచి కోలుకున్న మాథ్యూ షార్ట్, మిచెల్ ఓవెన్,మాథ్యూ రెన్షా కూడా వన్డే జట్టులో చోటు దక్కించుకున్నారు.గత సిరీస్‌లో ఆడిన మార్నస్ లబుషేన్, సీన్ అబాట్, ఆరోన్ హార్డీ ఈసారి జట్టులో లేరు.నవంబర్ 21న ప్రారంభమయ్యే యాషెస్ సిరీస్‌కు పూర్తి ఫిట్‌నెస్‌తో సిద్ధం కావడానికి కమిన్స్‌కు విశ్రాంతి ఇచ్చారు.టీ20 సిరీస్:జోష్ ఇంగ్లిస్, నాథన్ ఎల్లిస్ తిరిగి టీ20 జట్టులో చేరారు. అయితే గ్లెన్ మ్యాక్స్‌వెల్ మణికట్టు గాయంతో అందుబాటులో లేరు. టీ20 ప్రపంచకప్, స్వదేశంలో టెస్ట్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఆటగాళ్ల పనిభారాన్ని సమన్వయం చేసేందుకు కేవలం రెండు మ్యాచ్‌ల కోసం జట్టును ప్రకటించారు. అనుభవం మరియు యువత




కలయికతో జట్లను ఎంపిక చేసినట్లు సెలక్షన్ ఛైర్మన్ జార్జ్ బెయిలీ తెలిపారు.ఆస్ట్రేలియా వన్డే జట్టు:మిచెల్ మార్ష్ (కెప్టెన్),జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ క్యారీ,కూపర్ కొన్నోలీ,బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్,కామెరాన్ గ్రీన్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్,జోష్ ఇంగ్లిస్,మిచెల్ ఓవెన్, మాథ్యూ రెన్షా,మాథ్యూ షార్ట్,మిచెల్ స్టార్క్,ఆడమ్ జంపా.ఆస్ట్రేలియా టీ20 జట్టు (తొలి రెండు మ్యాచ్‌ల కోసం):మిచెల్ మార్ష్ (కెప్టెన్),సీన్ అబాట్,జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్,నాథన్ ఎల్లిస్,జోష్ హేజిల్‌వుడ్,ట్రావిస్ హెడ్,జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కునెమాన్,మిచెల్ ఓవెన్,మాథ్యూ షార్ట్,మార్కస్ స్టోయినిస్,ఆడమ్ జంపా.

## కరూర్ ఘటనలో ఆచితూచి అడుగులేస్తున్న విజయ్



**చెన్నై, అక్టోబర్07:** కరూర్ ఘటన తర్వాత విజయ్ కీలక నిర్ణయాలుతమిళనాడులోని కరూర్‌లో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటన విజయ్‌ను తీవ్రంగా కలచివేసింది.తన పార్టీ తమిళగ వెట్రి కళగం నిర్వహించిన ఆ ర్యాలీలో జరిగిన ఈ విషాదంలో 41 మంది ప్రాణాలు కోల్పోగా,వంద మందికి పైగా గాయపడ్డారు.సుమారు 2,000 నుంచి 3,000 మందికి సరిపడే ప్రాంగణంలో దాదాపు 30,000 మంది అభిమానులు చేరడంతో పరిస్థితి అదుపు తప్పిందని అధికారులు వెల్లడించారు.విజయ్ వేదికపైకి ఎక్కి అభిమానులకు అభివాదం చేస్తున్న సమయంలో గందరగోళం చెలరేగి,ఇది నిర్వాహక లోపం కారణంగానేజరిగిందని ప్రత్యక్షసాక్షులుచెబుతున్నారు.ఈఘటన తర్వాత విజయ్‌చేసుకుంటూ,భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, పార్టీని క్రమశిక్షణ,భద్రత,నిర్వహణ పరంగా పటిష్టం చేయడమే ఆయన లక్ష్యం.కొత్త నాయకత్వం, వాలంటీర్ ఫోర్స్ ఏర్పాటుకు శ్రీకారం ఈ విషాదం నుంచి పాఠాలు నేర్చుకున్న విజయ్,డీఎంకే,అన్నాడీఎంకే తరహాలో తన పార్టీకి ప్రత్యేక స్వచ్ఛంద సేవకుల దళం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పార్టీ సమావేశాలు,సభలు,ప్రచార కార్యక్రమాల్లో జనాన్ని నియంత్రించడం,భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించడం,అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన ఇవ్వడం వంటి అంశాలపై ఈ బృందానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.త్వరలోనే శిక్షణా శిబిరాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.ఇక కరూర్ ఘటన తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీ బుస్సీ ఆనంద్, ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సెక్రటరీ ఆదవ్ అర్జున్ వంటి కీలక నేతలు న్యాయపరమైన చిక్కుల కారణంగా పక్కకు తప్పుకున్నారు.ఈ నేపథ్యంలో విజయ్ స్వయంగా పార్టీ నిర్మాణ బాధ్యతలు చేపట్టి,అనుభవజ్ఞులైన కొత్తనాయకులను గుర్తించి రెండో స్థాయి లీడర్‌షిప్‌ను తీర్చిదిద్దుతున్నారు.కొత్తగా నియమితులయ్యే ఈ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు.పార్టీవర్గాల ప్రకారం,విజయ్‌త్వరలోనే ఈజాబితాను,వాలంటీర్ దళ వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.ఈ చర్యల ద్వారా కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంచి,టీవీకేను తమిళనాడులో ఒక శక్తివంతమైన రాజకీయ శక్తిగా మార్చడమే విజయ్ లక్ష్యం.


## రజనీకాంత్, కమల్ కాంబోలో మల్టీస్టారర్ దర్శకుడు ఎవరంటే?

దశాబ్దాల తర్వాత ఒకే తెరపై కనిపించబోతున్న దక్షిణ భారత సినీ జగత్తు దిగ్గజాలు సూపర్‌స్టార్ రజనీకాంత్,లోకనాయకుడు కమల్ హాసన్ ఈ వార్తే అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది.ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న ఈ కలయిక ఇప్పుడు నిజమవుతుందన్న సంకేతాలు వస్తుండగా,ఈ మల్టీస్టారర్ సినిమాపై కొత్త అప్‌డేట్ బయటకొచ్చింది.ఈ భారీ మల్టీస్టారర్‌కు యువ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వహిస్తారంటూ వచ్చిన వార్తలకు ఆయన స్వయంగా తెరదించారు.దీంతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ఎవరు దర్శకత్వం వహిస్తారనే దానిపై మళ్లీ ఉత్కంఠ నెలకొంది.కోలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ భారీ మల్టీస్టారర్‌కు దర్శకుడిగా తొలుత లోకేశ్‌కనగరాజ్ పేరు వినిపించింది.అయితేఇటీవల యువనటుడు,దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ పేరు తెరపైకి వచ్చింది.ఈ ప్రచారంపై ఆయన ఇటీవల స్పష్టత ఇచ్చారు.తన సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ విషయంపై మాట్లాడిన ప్రదీప్,ఆ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు."ప్రస్తుతం నేను దర్శకత్వంపై దృష్టి పెట్టడం లేదు.నా పూర్తి ఫోకస్ నటనపైనే ఉంది. ఆ ప్రాజెక్ట్ గురించి ఎక్కువగా మాట్లాడలేను"అని ఆయన తేల్చిచెప్పారు.ప్రాజెక్ట్ కోసం సంప్రదిస్తే ఏం చేస్తారని ప్రశ్నించగా అయితే,ఒకవేళ మిమ్మల్ని ఆ ప్రాజెక్ట్ కోసం సంప్రదిస్తే ఏం చేస్తారని ప్రశ్నించగా,ఆయన మౌనంగా



ఉండిపోయారు.ప్రదీప్ రంగనాథన్ క్లారిటీతో ఈ ప్రాజెక్టుకు దర్శకుడు ఎవరనే దానిపై మళ్లీ సస్పెన్స్ నెలకొంది. ఆయన ప్రకటనతో చిత్రబృందం మరో దర్శకుడి కోసం అన్వేషణ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం రజనీకాంత్ కూలీ వంటి విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. మరోవైపు కమల్ హాసన్ మాత్రం థగ్ లైఫ్ వంటి చిత్రంతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయారు.ఈ నేపథ్యంలో ఈ మల్టీస్టారర్ ఇద్దరి కెరీర్‌కు కీలకం కానుండగా, ఇంతటి భారీ ప్రాజెక్టుకు ఎవరు దర్శకత్వం వహిస్తారోనని కోలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## మానసిక ఒత్తిడి జయించడం ఎలా?



ఇటీవలి రోజుల్లో మెంటల్ టెన్షన్ అనేది చాలా మందిని వేధిస్తున్న సమస్యగా మారింది. పని ఒత్తిడి,వ్యక్తిగత ఇబ్బందులు,జీవనశైలి మార్పులు ఇవన్నీ కలిపి మనసుకు భారమవుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం చాలా అవసరం.మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి మార్గాలు:ప్రతిరోజు కొంత సమయం లోతైన శ్వాస వ్యాయామం,ధ్యానం చేయండి. ఇవి మనసును ప్రశాంతంగా ఉంచిఒత్తిడిని తగ్గిస్తాయి.మీకుఇష్టమైన హాబీలుచేసుకోండిసంగీతంవినడం,డాన్స్ చేయడం, పుస్తకాలు చదవడం,కవితలు రాయడం లాంటివి. ఇవి మీలోని నెగటివ్ ఆలోచనలను దూరం చేస్తాయి.ప్రకృతిలో కొంత సమయం గడపడం,నడకలు చేయడం కూడా మానసిక ఉపశమనం ఇస్తుంది.తప్పక మానుకోవాల్సిన అలవాట్లు:మద్యపానం,ధూమపానం వంటివి తాత్కాలిక ఉపశమనం ఇచ్చినట్టు అనిపించినా, దీర్ఘకాలంలో మానసికంగా ఇంకా బలహీనత కలిగిస్తాయి.నెగటివ్ ఆలోచనలు,ఆగ్రహం, నిరాశ వంటి భావాలను దూరంగా ఉంచండి.ముఖ్యంగా:మీ ఒత్తిడి ఎక్కువైందని అనిపిస్తే, దాన్ని దాచుకోవద్దు.మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోవడం కూడా ఒక ధైర్యమైన అడుగు.చిన్న మార్పులు,సానుకూల ఆలోచనలు మీ మనసును ఎంతో బలంగా ఉంచుతాయి.

## తెల్ల బంగారం.. రైతు శ్రమకు గ్లోబల్ గౌరవం



**హైదరాబాద్, అక్టోబర్07:** ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. వ్యవసాయ రంగంలో అత్యంత (ప్రాధాన్యం కలిగిన పత్తి పంట కేవలం వస్త్ర పరిశ్రమకే కాదు,కోట్లాది మంది రైతు ల జీవనాధారంగా నిలుస్తుంది. తెల్ల బంగారం అని పిలువబడే ఈ పంటకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం కల్పించ డం లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి ఆహార,వ్యవసాయ సంస్థ,ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐక్యరాజ్య సమితి వాణిజ్యాభివృద్ధి సదస్సు వంటి అంతర్జాతీయ సంస్థలుకలిసి 2019లో మొదటిసారిగా ప్రపంచపత్తిదినోత్సవాన్నిప్రారంభించాయి.2019 అక్టోబర్ 7న స్విట్జర్లాండ్లోని జెనీవాలో ఐక్యరాజ్య సమితి ఆహార,వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో జరిపారు.పత్తి ఉత్పత్తి దారులు, వ్యాపారులు,దుస్తుల తయారీ పరిశ్రమ,రైతులు, ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ఈ పంట ప్రాధాన్యాన్ని గుర్తు చేసుకునే రోజు ఇది.పత్తి కేవలం ఒక పంట మాత్రమే కాదు, అది లక్షలాది మంది రైతుల జీవనాధారం,దుస్తుల పరిశ్రమకు మూలాధారం, ప్రపంచ వ్యాపార చరిత్రలో ఒక ప్రధాన విభాగం.ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం పత్తి పంట ప్రాధాన్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించటం, దాని ఉత్పత్తి, వ్యాపారం,పర్యా వరణ అనుకూలత, ఆర్థిక ప్రాధాన్యతలపై అవగాహన కల్పిం చడం. పత్తి రైతులు ఎదుర్కొనే సమస్యలు, ధరల మార్పు లు, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై చర్చించటానికి, స్థిరమైన సాగు పద్ధతులను ప్రోత్సహించటానికి ఈ దినోత్సవం ఒక అంతర్జాతీయ వేదికగా నిలుస్తుంది.తెల్ల బంగారం.రైతు శ్రమకు గ్లోబల్ గౌరవం తెల్ల బంగారం.రైతు శ్రమకు గ్లోబల్ గౌరవం ప్రధాన పత్తి ఉత్పత్తి ప్రాంతాలుప్రపంచవ్యాప్తంగా ఎనభైకి పైగా దేశాలు పత్తిని సాగు చేస్తున్నాయి. చైనా, భారతదేశం, అమెరికా, బ్రెజిల్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. వీటిలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పత్తి సాగు దేశంగా నిలుస్తుంది. దేశంలోని మహారాష్ట్ర,తెలంగాణ,గుజరాత్,ఆంధ్రప్రదేశ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలు పత్తి ఉత్పత్తి లో అగ్రస్థానంలో ఉన్నాయి.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఎండ ప్రాంతాలు, వర్షాధారిత భూభాగాలుపత్తి సాగుకు అత్యంత అనుకూలమైనవిగా గుర్తించబడ్డాయి. భారతదేశం ప్రపంచ పత్తి ఉత్పత్తిలో కీలక స్థానం కలిగి ఉంది. చైనా తరువాత భారత్ ప్రపంచంలో రెండవ అతి పెద్ద పత్తి ఉత్పత్తిదారు.దేశవ్యాప్తంగా సుమారు 130 లక్షల హెక్టార్ల భూమిలో పత్తిసాగు జరుగుతోంది.సంవత్స రానికి సగటున 360400 లక్షలగింజల బేళ్ల పత్తిఉత్పత్తి అవుతుంది.ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,పంజాబ్,హర్యానా,మధ్యప్రదేశ్,తమిళనాడు రాష్ట్రాలు ప్రధాన పత్తి ఉత్పత్తి ప్రాంతాలు.భారతదేశం ప్రపంచ పత్తి ఎగుమతుల్లో కూడా మొదటి మూడు స్థానా ల్లో ఉంటుంది."మేడ్ ఇన్ ఇండియా కాటన్ అనే పేరుతో భారత పత్తి ప్రపంచ మార్కెట్లో నాణ్యతకు ప్రతీకగా నిలు స్తోంది. పత్తిపంట కేవలం వస్త్ర తయారీకి మాత్రమే కాకుండా అనేక అనుబంధ రంగాలకు ప్రాణాధారంగా నిలుస్తుంది. పత్తి విత్తనాల ద్వారా నూనె, పిండి, పశువుల మేత తయా రీ జరుగుతుంది. అలాగే టెక్స్టైల్ మిల్లులు, హ్యాండ్లూమ్ పరిశ్రమలు, తాడు తయారీ, మెడికల్ కాటన్ ఉత్పత్తులు వంటి అనేక రంగాలకు పత్తి ప్రధాన ముడి సరుకుగా ఉంది. ఈవిధంగా పత్తి పంట దేశ ఆర్థికవ్యవస్థలో కీలక స్తంభం గా నిలుస్తుంది. ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా పత్తి రైతుల సంక్షేమం, వారికి సరైన ధర భరోసా, కొత్త రకాల విత్తనాల అభివృద్ధి, నీటివనరుల సమర్థ వినియోగం, పర్యా వరణ అనుకూల సాగు విధానాల ప్రోత్సాహం వంటిఅంశా లపై ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు,అంతర్జాతీయ సంస్థలు చర్చలు నిర్వహిస్తాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ పరిధిలో ప్రారంభమైన "కాటన్ ప్రాజెక్టు (బుర్కినా ఫాసో,చాద్,మాలి,నైజర్) పత్తి ఉత్పత్తి దేశాల అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి కోసం రూపొందించ బడింది. పత్తి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడే పంట. ఇది సహజమైన, బయో డిగ్రేడబుల్ ఫైబర్ కావడంతో ప్లాస్టిక్, పాలిస్టర్ వంటి కాలుష్య కారక పదార్థాలకు ప్రత్యామ్నాయం అందిస్తుంది.పర్యావరణానికి మేలు చేసే స్థిరమైన వినియోగ పదార్థాలుగా నిలుస్తాయి."కాటన్ ఈజ్ లైఫ్ అనే నినాదం పత్తి మనిషి జీవితంలో ఉన్న అంతర్భాగాన్ని ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో ఈ రోజు సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు పత్తి రైతుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణలు, విత్తనాల ప్రదర్శనలు, ఎగుమతుల ప్రోత్సాహం, టెక్స్టైల్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞా నాల పరిచయం వంటి అనేక కార్యక్రమాలు ఈ రోజున నిర్వహించ బడతాయి. పత్తి పంట కేవలం వ్యవసాయం కాదు, అది గ్రామీణ భారత ఆర్థిక జీవితానికి నాడిగా ఉంది. రైతుల కృషి, కూలీల శ్రమ, పరిశ్రమల అభివృద్ధి, అంతర్జాతీయవాణిజ్య విస్తరణ "రైతుల కృషి, కూలీల శ్రమ, పరి శ్రమల అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ ఈ అన్ని కలిపి పత్తిని నాగరికతకు ప్రతీకగా నిలుస్తాయి. అందువల్ల అక్టోబర్ 7 ప్రపంచ పత్తి దినోత్సవం కేవలం ఒక పంటకు గౌరవ దినం కాదు, అది రైతుల శ్రమకు, ప్రకృతి ప్రసాదా నికి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అంకితమైన విశ్వమానవ ఉత్సవం. తెల్ల బంగారం అయిన పత్తి సమృద్ధి మానవ సమాజఅభివృద్ధికి మూలాధారం.

## జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి దాడి..

పాకిస్థాన్ లో బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ మరోసారి రెచ్చిపోయింది.జాఫర్ ఎక్స్‌ప్రెస్ ను లక్ష్యంగా చేసుకొని భీకర దాడికి పాల్పడింది. సింధ్‌బలూచిస్థాన్ సరిహద్దుకు సమీపంలో గల సుల్తాన్‌కోట్ ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై ఐఈడీ బాంబులు అమర్చి పేల్చింది. అదే సమయంలో క్వెట్టా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. ఆరు బోగీలు పట్టాలు తప్పాయి.ఈ ఘటనకు పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్ల బృందం బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ బాధ్యత వహించింది. ప్రమాద సమయంలో పాక్ ఆర్మీ సిబ్బంది రైలులో ప్రయాణిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. పేలుడు దాటికి అనేక మంది సైనికులు మరణించినట్లు పేర్కొంది. పలువురు గాయపడినట్లు వెల్లడించింది. బలూచిస్థాన్‌కు స్వాతంత్ర్యం వచ్చే వరకూ ఇలాంటి దాడులు కొనసాగుతాయని ఈ సందర్భంగా హెచ్చరించింది. మరోవైపు ఘటన సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించింది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారన్నదానిపై మాత్రం స్పష్టత లేదు.జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి దాడి.జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి దాడి..జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి జరగడం ఈ ఏడాది ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది మార్చిలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు హైజాక్ చేశారు.అందులోని వందలాది మందిని బందీలుగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వారిని రక్షించేందుకు వెళ్లిన పాక్ సైనికులను హతమార్చారు.అనంతరం పాక్ ఆర్మీ ఆపరేషన్ చేపట్టి బందీలను విడిచిపెట్టింది.ఆ తర్వాత జూన్‌లో మరోసారి ఈ రైలును లక్ష్యంగా చేసుకొని దాడి చేశారు. అంతేకాదు ఈ ప్రాంతంలో పాక్ ఆర్మీని లక్ష్యంగా చేసుకొని బలోచ్ గ్రూప్ వరుస దాడులకు పాల్పడుతోంది.